నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి

నవతెలంగాణ-తాంసి

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశంతో పాటు రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మండల నాయకులు అన్నారు. సోమవారం కప్పర్ల గ్రామంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు పంచారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, నారాయణ, శ్రీధర్‌రెడ్డి, రామన్న యాదవ్, ప్రభాకర్, అరుణ్, వెంకన్న, భరత్ పాల్గొన్నారు.



మండే ఎండలో ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఓ వైపు ఎండలు విపరీతంగా కొడుతుంటే పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీల ప్రచారాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంనాయక్ గుండి, గుడి గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ రైతు అధ్యక్షుడు మారుతి పటేల్ జిల్లా కేంద్రంతో పాటు హీరాపూర్ గ్రామాల్లో ప్రచారం చేసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలీం, సెండే దత్తు పాల్గొన్నారు.



వారమే గడువు..ప్రచారానికి పరుగు..!

- విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్న ప్రధాన పార్టీలు
- క్షణం తీరికలేకుండా తిరుగుతున్న అభ్యర్థులు
- తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాల్లో పర్యటన
- సోషల్ మీడియా వేదికగానూ మాటల యుద్ధం

లోక్‌సభ సమరానికి సమయం ఆసన్నమవుతోంది. మరో వారం రోజులే గడువు ఉండటంతో అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి 10గంటల వరకు ప్రజల్లోకి పరుగులు తీస్తున్నారు. పోలింగ్‌కు సమయం తక్కువగా ఉండటం, లోక్‌సభ పరిధి ఎక్కువగా ఉండటంతో అభ్యర్థులు, పార్టీల్లో టెన్షన్ పట్టుకుంది. ఏడు నియోజకవర్గాల్లోని పల్లెలు, మండల, పట్టణ కేంద్రాల్లో ఇంటింటికి తిరగడం అభ్యర్థులకు సవాల్‌గా మారుతోంది. మండల, పట్టణ కేంద్రాల్లో సభలు, సమావేశాలతో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు అధిక ఓటర్లు కలిగిన గ్రామాల్లో ప్రచారానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇప్పటికే అగ్రనేతల ప్రచారంతో జోష్ మీదున్న ప్రధాన పార్టీలు ఓటర్ల మద్దతు కూడగట్టడంలో తీరికలేకుండా ఉన్నాయి. పోలింగ్ నాటికి ప్రజల నుంచి మరింత మద్దతు సాధించేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరోపక్క క్షేత్రస్థాయి ప్రచారంతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారానూ విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది.

[illegible]

● విజయమే లక్ష్యంగా ప్రధాన పార్టీల ప్రయత్నం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ లోక్‌సభ సమరం రోజురోజుకూ వేడెక్కుతోంది. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ప్రచారం తీవ్రతరమవుతోంది. ఓ పక్క ఎండలు మండిపోతుండటం, మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లలేని పరిస్థితులు ఉన్నా ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థులు వాటిని లెక్క చేయడం లేదు. ఎండ వేడిమి, ఉక్కపోతకు తట్టుకోలేక అస్వస్థతకు, అనారోగ్యానికి గురవుతున్నా పట్టువదలడం లేదు. విజయమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ప్రచార పర్వంలో దూసుకుపోతుండటం ఆసక్తి రేపుతోంది. నువ్వా-నేనా అనే రీతిలో ప్రచారం మరింత హీటెక్కిస్తున్నారు. లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్



మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు ప్రచారం



ఆత్రం సుగుణకు మద్దతుగా సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం

సంతరించుకుంది.

ఉదయమే పల్లెలకు పరుగులు..!

ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు విజయమే లక్ష్యంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఆయా పల్లెలకు పయనమవుతున్నారు. రాత్రి 10గంటల వరకు సుమారు 10 నుంచి 20 గ్రామాలను చుట్టేస్తున్నారు. ఒకరిద్దరు మారుతోంది. సోషల్ మీడియా వేదికగానూ పార్టీల మధ్య ప్రచారం విస్తృతమవుతోంది. పార్టీలు, అభ్యర్థులపై పొగడ్తలు, విమర్శలతో రణరంగాన్ని తలపిస్తుండటం చర్చనీయాంశంగా మారుతోంది. మరోపక్క అభ్యర్థులు, పార్టీల గెలుపోటములపై జనాల్లో విస్తృత స్థాయిలో చర్చలు సాగుతుండటం లోక్‌సభ సమరాన్ని మరింత ఆసక్తికరంగా మారుస్తోంది.

ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, దానికి చైర్మన్‌గా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశంను నియమించాలని ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జాదవ్ శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తలవారి పరమేశ్వర్‌తో కలిసి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాలకుపైగా దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఉపకులాల హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉండాలని అన్ని ఉపకులాలను ఏకం చేసి అనేక పోరాటాలు చేసిన ఫలితంగానే నేడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు గురించి పెట్టిందన్నారు. అందులో భాగంగానే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి మద్దతునిచ్చిందన్నారు. హామీ మేరకు వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి బైరి వెంకటేశంను చైర్మన్‌గా నియమించే విషయంపై వెంటనే స్పష్టత నివ్వాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూ ఉపకులాల సమస్యలపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పోరాట సమితి ఉపాధ్యక్షులు అమర్‌నాథ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం : ఎంపీడీఓ



నవతెలంగాణ-తాంసి

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎంపీడీఓ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బందికి బాలవిహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరైన చేస్తే తల్లిదండ్రులతో పాటు వరునిపై కేసులు నమోదు చేస్తామన్నారు. బాల్య వివాహాలతో బాలికలు అనారోగ్యం బారిన పడుతారన్నారు. బాల్య వివాహాలు జరిగినట్లు దృష్టికి వస్తే అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది విఠాబాయి, బాగీర్థ, విజయలక్ష్మి, సవిత పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-కౌటాల

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గురుడుపేట గ్రామంలో జరిగింది. ఎస్సై ఎన్.మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బోగారపు భీంరావు(30) మద్యానికి బానిసై భార్యతో గొడవపడి నెల రోజులుగా ఒంటరిగా ఉంటున్నాడు. మద్యం తాగి ఆదివారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో సెల్‌టవర్ ఎక్కాడు. అది చూసిన గ్రామస్తులు నచ్చజెప్పి కిందికి దించారు. రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఎవరూ లేని సమయంలో సెల్‌టవర్ మళ్లీ ఎక్కి అక్కడి నుండి కాలుజారి కిందకు వచ్చాడు. 30 మీటర్ల ఎత్తులో తలకు బలమైన గాయాలు కావడంతో చనిపోయాడు. మృతుడికి భార్య సౌజన్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడి తల్లి బోగారపు కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఓటరు స్లిప్పులు తీసుకోనివారు వెంటనే తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారి ద్వారా జరుగుతోందని ఆర్డీఓ వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా ఓటర్ స్లిప్‌లు తీసుకోని వారు ఈ నెల 7, 8 తేదీలలో స్థానిక బూత్ స్థాయి అధికారిని సంప్రదించి తీసుకొని ఓటు హక్కును మే13న వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు ఎక్కడైతే తమ ఓటును వినియోగించుకుంటారో ఆ కేంద్రం వద్దనే బూత్ లెవల్ అధికారి పేరు, సెల్ నంబర్ తదితర వివరాలు అందుబాటులో ఉన్నాయని, వారి ద్వారా సమాచారం సేకరించి, ఓటర్ స్లిప్‌లను తీసుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలట్‌కు ఇంకా రెండు రోజులే సమయం ఉన్నందున ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, పోలీస్, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది తమ ఓటు హక్కును ఈ నెల 7,8 తేదీలలో వినియోగించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలట్ ద్వారా 1,514 మంది వినియోగించుకున్నారని పేర్కొన్నారు.. రాంనగర్, షాద్‌నగర్, వాగాపూర్, టీచర్స్ కాలనీ, న్యూహౌసింగ్ బోర్డు, పిట్టలవాడ తదితర కాలనీల్లో ఇంకా ఓటర్ స్లిప్‌లు తీసుకోని వారు ఆయా పోలింగ్ కేంద్రాలలో సంప్రదించి తీసుకోవాలని పేర్కొన్నారు..

ఆత్రం సుగుణ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు
- కాంగ్రెస్‌లో భారీగా చేరిన సారంగాపూర్ యువకులు



నవతెలంగాణ-సారంగాపూర్

ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. సోమవారం మండలంలోని జెండానగర్‌కు చెందిన గంగాధర్, పోతన్నతోపాటు బీఆర్ఎస్ నాయకులు 50 మంది డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి హస్తం పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు అందించి న్యాయం చేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని, ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కేంద్రంలో అధికారంలోకి రావడానికి పని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు మరో ఏడు రోజుల గడువు మాత్రమే ఉందని, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి ఆదివాసీ ముద్దుబిడ్డ ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మొదటిసారిగా ఆదివాసి ముద్దుబిడ్డ ఆత్రం సుగుణకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారన్నారు. మండలం నుండి భారీ మెజార్టీ వచ్చేటట్టు నాయకులు కష్టపడి పని చేయాలని కోరారు. మహిళ అభ్యర్థిని పార్లమెంటుకు పంపిస్తే ఉమ్మడి జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇంటింటికెళ్లి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలు వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రాష్ట్రానికి చేసిందేమీలేదని, అలాంటి పార్టీని నమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ రాజ్ మహమ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, విలాస్‌రావ్, నర్సారెడ్డి, సలీం, భూమన్న, పోతన్న, గంగాధర్ పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీలో సూపర్ సేవలందిస్తున్నాం

- రిమ్స్ డైరెక్టర్ డా.రాథోడ్ జైసింగ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్ సూచించారు. సోమవారం సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సూపర్ స్పెషలిటీలో న్యూరో, పిడియాట్రిక్, అంకో సర్జన్‌తో పాటు కార్డియాలజీ వైద్యులు ఓపీ విభాగంలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. త్వరలోనే క్యాథ్ ల్యాబ్‌తో పాటు ఎంఆర్ఐని ప్రారంభిస్తామని తెలిపారు. రిమ్స్‌లో ప్రస్తుతం 120 మంది వైద్య విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, దాన్ని 170కు పెంచడంతో పాటు పీజీ సీట్లు పెంచేలా నివేదికలు పెట్టామన్నారు. తద్వారా వైద్యుల కొరతను పూర్తి స్థాయిలో తగ్గిస్తామన్నారు. ఇటీవల ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తండ్రికి క్యాన్సర్ చికిత్సలు, సర్జరి చేశామన్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఆదిలాబాద్ నుంచి ఏ ఒక్క రోగి కూడా రిఫర్ కాకుండా సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఇద్రిస్ అక్బాని, నోడల్ ఆఫీసర్ డా.కళ్యాణ్‌రెడ్డి, అంకాలజీ సర్జికల్ శ్రీకాంత్, న్యూరో సర్జన్ విజయ్ మోహన్, పిడియాట్రిక్ సర్జన్ దేవిదాస్ చంబ్ల, ప్లాస్టిక్ సర్జన్ రాజేష్ యాదవ్, మధులిక, ఆర్ఎంఓ చంపత్‌రావ్ పాల్గొన్నారు.

వేసవిలో ఆయిల్ ఫామ్ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వేసవిలో ఆయిల్ ఫామ్ రైతులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం అన్నారు. వేసవిలో ఆయిల్ ఫాం పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 900 నుండి 1000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఎండలు ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటుకుంటున్నాయన్నారు. ఈ సమయంలో ఆయిల్ ఫామ్ రైతులు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఒకటి నుండి మూడు సంవత్సరాల వయస్సు గల ఆయిల్ పామ్ తోటల్లో మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుము, పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలన్నారు. జనుము పూతకు వచ్చిన వెను వెంటనే చిన్నచిన్న ముక్కలుగా కోసి పాదులో చుట్టూ వేయాలన్నారు. ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు ఇరువైపులా ఒక్కో మైక్రోజెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలని సూచించారు. వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150-165 లీటర్ల నీటిని అందించాలని, చెట్టుకు ఇరుపక్కల ఒక్కో జెట్‌కు గంటకు 40 లీటర్ల సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2గంటలు నీరు అందివ్వాలన్నారు. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలని తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న తోటల్లో మైక్రో జెట్స్ బదులుగా డ్రిపర్ల ద్వారా నీటి తడులు దఫదఫాలుగా ఇవ్వాలన్నారు. మూడేళ్ల లోపు వయసున్న ఆయిల్ పామ్ మొక్కల్లోని పూగుత్తులను ప్రతి నెల అబ్లెషన్ సాధనంతో రెండు సార్లు తొలగించాలన్నారు. అంతర పంటలు వేసినట్లయితే, అంతర పంటలకు కూడా సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు డైరీలలో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి అట్టి వివరాలను నమోదు చేయాలన్నారు. ఎదిగిన తోటల్లో గెలలు కోసిన తరువాత, నరికి ముక్కలు చేసిన వాటి ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను, ఖాళీ గెలలను, పాదుల్లో మల్చింగ్‌గా పరచాలన్నారు. ఎదిగిన తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెలను, అల్యూమినియం కడ్డీని, కత్తిని ఉపయోగించి కోయాలన్నారు. ఎక్కువగా పోషక లోపాలు కనిపించినట్లైతే మట్టి, పత్ర విశ్లేషణ కొరకు నమూనాలు క్రితం పంపనట్లయితే సిఫార్సు చేసిన రీతిలో సేకరించి విశ్లేషణ కొరకు వెంటనే పంపాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే ఉద్యానవన అధికారులను కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న డీఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో డీఎస్పీ తన ఓటును వినియోగించుకున్నారు. సోమవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ ఓటు వేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ సూచించారు. కలెక్టరేట్‌లోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర సేవల శాఖల ఉద్యోగులు, పాత్రికేయుడు సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల, అగ్నిమాపక శాఖ అధికారి రమాకాంత్, పాత్రికేయుడు శ్రీకాంత్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-కడెం

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై మండలంలోని ఎలాగడప గ్రామ మాజీ ఎంపీటీసీ కర్నే శ్రీనివాస్, మండలాధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మండల అధ్యక్షులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎలగడప గ్రామ అధ్యక్షులు అబ్దుల్ రహీం, మాజీ సర్పంచ్ కటకనపల్లి భూమేష్, మాజీ మండల అధ్యక్షులు గొల్ల వెంకటేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడిగెల భూషణ్, ఇస్రు పటేల్, కమలాకర్, అంజి, సురేష్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-ఉట్నూర్

ఖానాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు సోమవారం కామాయిపేట్ గ్రామంలో ప్రచారం చేస్తూ భారీ మెజార్టీతో ఆత్రం సక్కును గెలిపించాలని అన్నారు. ఏదైనా అభివృద్ధి చేయాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని అన్నారు. సోమవారం అనంతరం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు ఆధ్వర్యంలో బాబాపూర్ గ్రామపంచాయతి మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు రషీద్, మాజీ మండల అధ్యక్షులు సింగారే భరత్, నాయకులు కాటం రమేష్, కేంద్ర రమేష్, మరప బాజీరావు, సాయికుమార్, సీతారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాథోడ్ బిక్కు(80) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. గ్రామానికి ఆయన చాలా కాలం పాటుగా కారోబారీగా సేవలు అందించారు. పదేండ్ల కింద సర్పంచ్ పోటీలో నిలబడి గట్టి పోటీ ఇచ్చి ఓడిపోయారు. అనంతరం అదే సంవత్సరం ఎంపీటీసీగా గెలిచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఐదేండ్ల కాలం పాటు గ్రామానికి మంచి సేవలు అందించారు. ఆయన అంత్యక్రియలకు జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో పాటు వివిధ పార్టీ మండల నాయకులు హాజరై కుటుంబ సభ్యులు పరామర్శించారు. వారివెంట ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్, దేవ్‌రావ్ లోఖండే, మాజీ జెడ్పీటీసీ హేమలత బిరుజులాల్, నర్సింగ్ మోరే, మాజీ సర్పంచ్ శేషరావ్, రాథోడ్ మధుకర్, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

నేటి మేడే ముగింపు సభను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ కుమార్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మేడే వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మే 7న జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ తెలిపారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెంట్రల్ గార్డెన్ టీఎన్జీఓస్‌లో నిర్వహించే సభతో మేడే వారోత్సవాలను ముగించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ సభకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ అఖిలభారత కోశాధికారి ఎం.సాయిబాబు హాజరవుతున్నట్లు తెలిపారు. సభలో భారతదేశ కార్మిక వర్గం స్థితిగతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఎన్నికల నేపథ్యంలో భారత కార్మిక వర్గం నిర్వర్తించాల్సిన కర్తవ్యాల గురించి తెలియజేస్తారని అన్నారు. ర్యాలీ బహిరంగ సభకు సీఐటీయూ అనుబంధ రంగాల కార్మికులు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా కమిటీ సభ్యులు పండుగ పొచ్చన్న, నాయకులు సిరిగిరి దశాంత్, వినీత్ పాల్గొన్నారు.

బాధితునికి ఎంపీ అభ్యర్థి పరామర్శ



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని చించుఘాట్ ఎంపీటీసీ కుమ్ర జంగు ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ చేసుకున్నారు. సోమవారం విషయం తెలుసుకున్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు బాధితున్ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని కోరారు. ఆత్రం సక్కు వెంట చించుఘాట్ మాజీ సర్పంచ్ కుమ్ర శ్యామ్ రావ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆత్రం వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కొత్తపెలి సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని ఖండాల తండా, పోతగూడ(1), పొతగూడ(2), పోతగూడ(3), గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు గేడం రాము, కుమ్ర రాజు, గేడం లీలావతి, రాథోడ్ అంకుష్ పాల్గొన్నారు.

దోడందలో మొబైల్ వైద్యశిబిరం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని మారుమూల గ్రామమైన దోడందలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ కుడ్మెత మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం మొబైల్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి పరిసర గ్రామాలైన చీలాటిగూడ, గట్టేపల్లి, కొలాం గూడ, తదితర గ్రామాల ప్రజలు తరలివచ్చారు. స్త్రీ వ్యాధి నిపుణురాలు డా.అఫ్రీన్ షరీఫ్, ఫిజిషియన్ డా.సాయినాథ్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. మొత్తం 117 ఒపీలను పరీక్షించారు. వీరిలో 19 మంది గర్భవతులు, 24 మంది రోగులకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. ఇద్దరు బాలింతలకు మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు రెఫెర్ చేశారు. ఈ వైద్యశిబిరంలో స్థానిక వైద్యులు డా.శ్రీకాంత్, శ్యాంపూర్ పీహెచ్‌సీ వైద్యులు డా.సందీప్, సిబ్బంది హెచ్ఎస్.శ్రీనివాస్, తులసీదాస్, జ్యోతి, లక్ష్మీ పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్



నవతెలంగాణ-తలమడుగు

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్ తెలిపారు. సోమవారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట వెంకటేష్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఎంపీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపిస్తాయని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలించిన మాజీ ఆయన రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల సమస్యలను పట్టించుకోరని తెలిపారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు కిరణ్ కుమార్, అబ్దుల్లా, ఆశన్న యాదవ్, గజానంద్, రమేష్, రవికాంత్ యాదవ్, అభిరామ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గంగాధర్, ప్రకాష్‌రెడ్డి, లచ్చన్న, శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ రాంబాయి, అజయ్, కిషన్, మగ్గిడి ప్రకాష్, పైడి నారాయణ, నర్సింగు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితునికి మాజీ మంత్రి ఐకేరెడ్డి పరామర్శ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని రాచపూర్ గ్రామానికి చెందిన మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాతం గంగారాం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బాధితున్ని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లోల సురేందర్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, పాకాల రామచందర్, కేశం రమేష్ యాదవ్, మేకల రాజేంధర్, శ్రీకాంత్ యాదవ్, సింగం రాజు, పోశెట్టి, మండల నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-ఉట్నూర్

దేవకీయా వర్ధంతి సందర్భంగా సోమవారం ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దేవకీయా పౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవకీయా పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జాదవ్ బంకట్‌లాల్ మాట్లాడుతూ అమ్మ గుర్తుగా, ప్రతి సంవత్సరం రోగులకు, నిరుపేదలకు నా వంతుగా పండ్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ, నాన్న ల ఆశీర్వాదం పొందుతూ ముందుకు సాగాలని, అమ్మ నాన్న లేనిది చోటే లేదని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డాక్టర్.మహేందర్ ఉసావె మాజీ అధ్యక్షులు రాథోడ్ శ్రావణ్, డాక్టర్ ఇందల్ సింగ్ బంజారా కవులు చవాన్ ప్రమేశ్వర్, బంజారా యువ సేన ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ మహేందర్, జాదవ్ సంజీవ్, సాగర్ పాల్గొన్నారు.

దళారులు, మార్కెట్ సిబ్బంది కుమ్మక్కు

- పట్టుబడ్డ జొన్నలపై కొనసాగుతున్న విచారణ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

దళారులు సహకార సంఘం సిబ్బంది కుమ్మక్కు కావడంతోనే ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో వీరి దందా జోరుగా కొనసాగుతుందని తెలుస్తోంది. సోమవారం జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి, ఏడీ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అనసూయ ట్రేడర్‌లో ఐచర్ వ్యానులో నింపుతున్న 140 క్వింటాళ్ల జొన్నలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సదరు దళారి తన సొంత భూమిలో పండిన జొన్నలంటూ జిల్లా అధికారులకు తప్పు తోవ పట్టించే ప్రయత్నం చేశాడు. ఒక్కో సంచిలో సరిగ్గా 51 కిలోల చొప్పున తూకం ఎందుకు చేశారని అధికారులు అడుగగా పొంతన లేని సమాధానం ఇచ్చాడు. తాను ఒక్కడినే మార్క్‌ఫెడ్‌కు అమ్మడం లేదని, ప్రతి దళారుల వద్ద వందల క్వింటాళ్లు గోదాంలో నిలువ ఉన్నాయని చెప్పడంతో వీరి దందా ఎంతవరకు కొనసాగుతుందో ఊహించు కోవచ్చు. పట్టుకున్న జొన్నలపై జిల్లా అధికారులు రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశించారు.

మార్కెట్ సిబ్బంది, దళారుల మిలాకత్...

స్థానిక మార్కెట్ సిబ్బంది దళారులు, మిలాకత్ తోనే కావడంతోనే వీరి దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతుందని తెలుస్తోంది. మార్కెట్ సిబ్బంది దళారుల వాహనాలను పక్క దారి నుంచి రాత్రికి రాత్రే మార్కెట్ యార్డులో కుప్పలు కుప్పలుగా తెచ్చి అమ్మకానికి సిద్ధంగా ఉంచుతున్నారు. ఇలా చేయడం వల్ల ఒకే రోజుకు జొన్న సరుకుతో మార్కెట్ ప్రాంగణమంతా నిండిపోతోంది.

అసలైన రైతులు మార్కెట్‌కు జొన్నలు అమ్ముదామన్న గేటును మూసి ఉంచి స్థలం లేదంటూ వేటింగ్‌లో ఉంచుతున్నారు. ఇప్పటికైనా వీరి ఆగడాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మందోట స్థలం తమదే..

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలోని మార్కెట్ యార్డు పక్కన ఉన్న మందోట స్థలం తమదని కొందరు కావాలనే సమస్యను సృష్టిస్తున్నారని సదరు బాధిత కుటుంబ సభ్యులు సిరిగారపు లింగన్న, చిన్న లింగన్న, శంకర్, రాజన్న, రాజు, రాజశేఖర్, రాజేంధర్, రమేష్, లక్ష్మీ, నర్సు, సాయన్న రాజవ్వ ఒక ప్రకటనలో తెలిపారు. మాకు వారసత్వంగా వచ్చిన ఎకరం 16 గుంటల భూమికి సంబంధించిన దస్త్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. కొందరు నాయకులు పనిగట్టుకొని మాది కాదని దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

ఆప్యాయంగా పలకరిస్తూ.. ఓట్లను అభ్యర్థిస్తూ..

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ సోమవారం మండలంలోని మారుమూల గ్రామాల్లో ఆప్యాయంగా పలకరిస్తూ... ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గ్రామాలైన వడగావ్, హీరాపూర్, మారుతీగూడ, సిరికొండ మండలంలోని కన్నాపూర్, లచ్చింపూర్, ఇంద్రవెల్లి మండలంలోని దస్నాపూర్, దస్నాపూర్‌గూడ తదితర గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ముఖాడె ఉత్తం, నాగోరావ్, మెస్రం నాగనాథ్, తులసిరామ్ ఉన్నారు.

ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

- జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి



నవతెలంగాణ-తలమడుగు

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బరంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సాపూర్, మద్నాపూర్, కొలంగూడ, నందిగామ, న్యూనందిగామ, రేకులగూడ ఆదివాసీ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

బరంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్, సూదం యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, మాజీ సింగిల్ విండో చైర్మెన్ ప్రకాష్‌రావు, ఎంపీటీసీ వెంకన్న యాదవ్, పోశెట్టి, సళ్ల దేవన్న, రావుల నారాయణ, ప్రతాప్, బాపూరావు, వసంత్, రాము, నర్సయ్య, పలు గ్రామాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు అంబలి పంపిణీ



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన గ్రామ ప్రజలకు సోమవారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని అజ్మీర జయచంద్ర నాయక్ చేపట్టారు. ప్రజలు ఉపాధి హామీ పనులకు వెళ్లే ప్రాంతానికి నీళ్లు తీసుకోని తరచుగా తాగుతూ ఉండాలని కోరారు. ఈ అంబలి కార్యక్రమంలో కూలీలు ఉన్నారు.

సొంతగూటికి చేరిన ఎంపీపీ

నవతెలంగాణ-సిరికొండ

ఇటీవల బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన సిరికొండ ఎంపీపీ పెందూర్ అమృత్ రావ్ మళ్లీ తిరిగి తన సొంతగూటి అయిన బీజేపీలో చేరారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సరైన ప్రాధాన్యత లేదని, కార్యకర్తలను పట్టించుకోకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని అన్నారు. ఐదు నెలల్లోనే అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎంపీపీతో పాటు పలువురు మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అమూల్, నాయకులు మాణిక్ రావ్, ప్రహ్లాద్, మారుతి, రమేష్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు

నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో భారీగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసి వినియోగించుకున్నారు. సోమవారం టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ చంద్రకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పని సరిగా సద్వినియోగం చేయాలని కోరారు. అనంతరం తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్టు చూపిస్తూ, మిగతా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.



ఉపాధి హామీలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సిరికొండ

ఉపాధి హామీ చట్టంలో పలు అవకతవకలు జరుగుతున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బోయర్ తుకారాం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో చాలావరకు అవకతవకాలు జరుగుతున్నాయని అన్నారు. పలువురు కూలీలు పనికి వెళ్లిన సరిగా వేతనాలు ఇవ్వడం లేదని, వేతనంలో సగం కోత విధిస్తూ, అధికారులు జల్సాలకు అలవాటు పడుతున్నారని అన్నారు. పని చేసిన కూలీలకు జమ చేయకుండా, పనికి రాని వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ తనకు తాను ఒక పెద్ద అధికారిగా చలామణి అవుతూ, పైఅధికారుల అండదండలు నాకు ఉన్నాయనే భావనతో, అక్రమాలకు పాల్పడుతూ, నిరుపేద కూలీల డబ్బులు కాజేస్తున్నారని అన్నారు. తక్షణమే సదరు అధికారిపై చర్యలు తీసుకొని కూలీలకు న్యాయం చేయాలని కోరారు.

12క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-జైనథ్

12 క్వింటాళ్ల వరకు జొన్నల కొనుగోలును వెంటనే అమలు చేయాలని మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాకేష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 8క్వింటాళ్ల 85కిలోలను మాత్రమే జొన్నలు కొంటోందని, కానీ ఒక్కో రైతుకు ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్దేశించిన మేరకు కాకుండా 12క్వింటాళ్లను పెంచి కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిన విధంగాయ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 12క్వింటాళ్ల కొనుగోలును తక్షణమే అమలు చేయాలని జొన్న రైతుల తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడాం రాకేష్, పొచ్చన్న, సురేష్‌రెడ్డి, అశోక్, వికాస్, వినోద్, తరుణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-వాంకిడి

కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని కన్నర్‌గావ్, కోమటిగూడ, కమాన గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అడ్లూరి లోకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను, మెనీఫెస్టోలను అంశాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేపట్టామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను అమలుపరుస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే రైతులకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకుంటామన్నారు. ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన ప్రజా నాయకురాలు ఆత్రం సుగుణను చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాడి గణేష్, రమేష్, సురేష్, బ్రహ్మయ్య, ఉద్దవ్ పాల్గొన్నారు.

ఉచిత గొడుగులు పంపిణీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వేడి నుండి చిన్న వ్యాపారులను కాపాడేందుకు సిర్పూరు పేపర్ మిల్లు యాజమాన్యం, స్పర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు. రోడ్డు పక్కన వ్యాపారులను నిర్వహించేకునే చిరు వ్యాపారులు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వీటిని పంపిణీ చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం ప్రతినిధులు తుమ్మ రమేష్, నాగేశ్వర్‌రావు, స్పర్శ ఫౌండేషన్ మేనేజర్ రీనా బివాల్, సభ్యులు అశోక్, సుందరం, సుశీల పాల్గొన్నారు.

నీట్ ప్రశ్నపత్రం తారుమారు

- నిర్వాహకుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపం
- పరీక్ష నిర్వహణపై ఆర్డీఓ విచారణ
- కలెక్టర్ హామీ ఇచ్చిన వీడని ఆందోళన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వైద్య వృత్తిలో చేరాలని సంవత్సరాల తరబడి చదివి విద్యార్థులు పరీక్షలు రాస్తారు. అలా ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రతినిధి అయిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నీట్ పరీక్ష నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షకు మొట్టమొదటిసారి జిల్లా కేంద్రంలో సెంటర్ ఇవ్వగా అది అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు శాపంగా మారింది. పేపర్ తారుమారు కావడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.

నీట్ పరీక్ష ప్రశ్న పత్రం తారుమారు

వైద్య వృత్తిలో ప్రవేశాల కోసం ఎన్‌టీఏ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సెంటర్‌లో తారు మారయింది. నీట్ పరీక్షలకు సంబంధించిన పేపర్లు రెండు సెట్లుగా రూపొందించగా ఒక సెట్ పేపర్ ఎస్బీఐ బ్యాంకులో మరొక సెట్ పేపర్ కెనరా బ్యాంక్‌లో ఉంచారు. సెంటర్‌కు మెయిల్ ద్వారా ఎన్‌టీఏ అధికారులు పంపించిన నిబంధనల ప్రకారం ఎస్బీఐలో ఉంచిన సెట్ పేపర్ వాడాల్సి ఉన్నప్పటికీ కెనరా బ్యాంక్‌లో ఉంచిన సెట్ పేపర్ తీసుకువచ్చారు.

నిర్వాహకుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపం

విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే పరీక్ష నిర్వహణ పట్ల నిర్వాకులు నిర్లక్ష్యంగా ఉండడం విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారింది. ఎన్‌టీఏ నుండి వచ్చిన మెయిల్ కూడా అధికారులు సరిగ్గా చూడలేదంటే వారి నిర్వహణ సామర్థ్యం అర్థమవుతుంది. దేశవ్యాప్తంగా "జీఆర్‌బడీయూ" సెట్ నిర్వహించగా ఆసిఫాబాద్‌లో మాత్రం "ఎన్ఏజీఎన్‌యూ" సెట్ నిర్వహించారు. అయితే మిగతా దేశవ్యాప్తంగా ఇచ్చిన సెంటర్లలో ప్రశ్నాపత్రానికి బార్ కోడ్ ఉండగా జిల్లా కేంద్రంలో ఇచ్చిన ప్రశ్నాపత్రానికి ఎటువంటి బార్ కోడ్ లేదు.



కలెక్టరేట్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు



నీట్ సెంటర్‌లో విచారణ చేపడుతున్న ఆర్డీఓ



ఆసిఫాబాద్‌లోని నీట్ సెంటర్

పరీక్ష నిర్వహణపై ఆర్డీఓ విచారణ

ప్రశ్నాపత్రం తారుమారుపై స్థానిక ఆర్డీఓ లోకేశ్వరరావు సెంటర్‌కు వెళ్లి సిటీ కోఆర్డినేటర్ నరేందర్‌ను విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తారుమారైన మాట వాస్తవమేనని, ఎన్‌టీఏ అధికారులతో మాట్లాడడం జరిగిందని విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా కేంద్రాల్లోని సెంటర్‌లో ఇచ్చిన ప్రశ్నాపత్రం ప్రధాన ప్రశ్నాపత్రానికి బ్యాకప్ పేపర్‌గా ఉంటుందని పేపర్లు దిద్ది ఫలితాలు ఇస్తారని తెలిపారు.

కలెక్టర్ హామీ ఇచ్చిన వీడని ఆందోళన

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆర్డీఓ విచారణ అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు ఇచ్చిన వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తున్నానని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారిక "కీ" రెండు పేపర్లకు వస్తుందని తెలిపారు. ఇదే సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ అధికారిక వెబ్‌సైట్‌లో సెంటర్‌లో జరిగిన తప్పిదం పెట్టేలా ఉన్నతాధికారులతో మాట్లాడాలని అప్పుడే కొంత ఊరట లభిస్తుందని కోరారు. దానికి కలెక్టర్ స్పందిస్తూ అలా పెట్టడానికి వీలు కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కలెక్టర్ హామీ ఇచ్చినప్పటికీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో ఆందోళన తొలగినట్లు కనిపించలేదు.

అధికారిక వెబ్‌సైట్‌లో తప్పు పెట్టేలా చూడాలి

- కోట రాగవీణ, విద్యార్థిని.



జిల్లా కేంద్రంలో నేను రాసిన సెంటర్‌లో పేపర్ తారుమారు జరిగిన సంఘటన అధికారిక వెబ్ సైట్‌లో పెట్టాలి. అప్పుడే మాకు కొంత నమ్మకం కలుగుతుంది. ఆ విధంగా ఉన్నతాధికారులు కృషి చేయాలని కోరుతున్నాం.

రెండోసారి పరీక్ష రాస్తున్న న్యాయం చేయాలి

-డొబ్బల నేహ, గోలేటి విద్యార్థిని



గత సంవత్సరం నీట్ పరీక్ష రాసినప్పటికీ అనుకున్న ర్యాంకు రాలేదు. దానిని సాధించడానికి రెండోసారి సిద్ధమయ్యాను. నిర్వాహకులు నిర్లక్ష్యం చేయడంతో భవిష్యత్తు గందరగోళంలో పడింది. అధికారులు న్యాయం చేయాలి. పేపర్ దిద్దేలా చూడాలి.

కఠినత్వం ఆధారంగా మార్కులు వేయాలి

-రేణికుంట్ల నయన్, విద్యార్థి



జిల్లా కేంద్రంలో నేను రాసిన సెంటర్‌లో ప్రశ్నపత్రం మార్పు కావడంతో దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రశ్నాపత్రంతో పోలిస్తే కొంత కఠినంగా ఉంది. అధికారులు న్యాయం చేయడంతో పాటు మార్కులు వేసే సందర్భంలో కఠినత్వాన్ని ఆధారంగా చేసుకుని మార్కులు వేయాలి.

కీ పేపర్ చూసిన తర్వాత తప్పు గుర్తించాం

- దాసరి దీపంగి, విద్యార్థిని



పరీక్ష పూర్తయి ఇంటికి వెళ్ళిన తర్వాత కళాశాల నుండి కీ పేపర్ పంపించారు. దానితో పోల్చుకున్నప్పుడు మా ప్రశ్న పత్రానికి సరిపోలేదు. వెంటనే స్నేహితులకు ఫోన్ చేసి తెలుసుకోగా పేపర్ మారిందని గుర్తించాం. వెంటనే సెంటర్ వద్దకు వెళ్లి నిర్వాహకులకు విషయం తెలిపాం.

ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- కాగజ్‌నగర్ ఏఓ రామక్రిష్ణ



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే డీలర్లు రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి రామక్రిష్ణ సూచించారు. మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల అమ్మకం, నిల్వల వివరాలను రిజిస్టర్‌లో పొందుపర్చాలని, రైతులకు రశీదులు ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించినా, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసగించినా వ్యాపారుల లైసెన్స్‌లు రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు ఎట్టి పరిస్థితిలో రసీదులు లేకుండా కొనకూడదని కోరారు. ఎక్కువ ధరకు అమ్మడం లాంటివి చేయకూడదని స్పష్టం చేశారు. రసీదుల్లో రాసిన ధరలే దుకాణాల్లోని ధరల పట్టికలో ఉండాలని చెప్పారు. దుకాణాదారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే తమ దృష్టికి తేవాలని రైతులకు సూచించారు. ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా వ్యవసాయ శాఖ, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డీలర్లు విధిగా తమ లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రైతులు వేసవి దుక్కులు సిద్ధం చేసుకుని ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలున్నా ఏఓ సెల్ 9985328868లో సంప్రదించవచ్చని తెలిపారు. డీలర్లు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌ను ప్రముఖులు వినియోగించుకున్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సంపత్, తహసీల్దార్ శ్రీనివాస్ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకొని మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతి సిబ్బంది భాగస్వామి కావాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఈనెల 8 వరకు పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతుందని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తీర్మానం



నవతెలంగాణ-బెజ్జూరు

బెజ్జూరు సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు సహకార సంఘం చైర్మన్ ఓంప్రకాష్ తెలిపారు. సోమవారం సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో బెజ్జూరు, బారెగూడ, ఎల్లూరు, గుంట్లపేట, కొండపెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానించినట్టు ఆయన పేర్కొన్నారు. 2018 సంవత్సరం, 2024 సంవత్సరం వరకు రికార్డుల పరిశీలన కొరకు ఏడీసీసీ మేనేజర్‌కు రికార్డులు అప్పగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాదేశిక సభ్యులు రాచకొండ శ్రీవర్ధన్ పాల్గొన్నారు.

జిల్లాల కుదింపు యోచన విరమించుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను కుదింపు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ యోచన సరికాదని, దీనిని విరమించుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం గత ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిందని, ఈ కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. కాబట్టి ఈ కొత్త జిల్లాల రద్దు యోచనను విరమించుకోవాలని సూచించారు.

పీవీటీజీ గురుకులంలో దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పీవీటీజీ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి 4 నుండి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీలతో పాటు మూడో తరగతిలో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మూడో తరగతిలో 80, సీట్లు 4వ తరగతిలో 40, 5వ తరగతిలో 41, 9వ తరగతిలో ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని, మొత్తంగా 168 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న సీట్ల కోసం పీవీటీజీ తెగలు కొలాం, తోటి, మన్నె తెగకు చెందినవారు ఈనెల 31లోపు జిల్లా కేంద్రంలోని గురుకులంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని పాపన్‌పేట గ్రామంలో కొద్ది రోజుల క్రితం మృతిచెందిన అల్లె శంకర్ కుటుంబాన్ని సోమవారం బీజేపీ నాయకులు పాల్వాయి సుధాకర్‌రావు పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు కేంద్ర మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, జాడి డిగంబర్, బుజాడి మల్లేష్, తిరుపతి, భాస్కర్‌రాజు, నేరెళ్ల సంతోష్ ఉన్నారు.

జాడలేని భారత్ రైస్

- కిలో రూ.29కే సన్నబియ్యం అంటూ కేంద్రం ప్రకటన
- జిల్లాలో అందుబాటులోకి రాని విక్రయ కేంద్రాలు
- సమాచారం తెలియక జనంలో అయోమయం

కేంద్రప్రభుత్వం ప్రకటించిన భారత్ రైస్ జాడలేకుండా పోయింది. రూ.29లకే సన్నబియ్యం అందిస్తామని ఘనంగా చెప్పిన కేంద్రప్రభుత్వం వాటి విక్రయ కేంద్రాలను మాత్రం ప్రారంభించడం లేదు. ఇప్పటికే ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల వంటి జిల్లా కేంద్రాల్లో కొన్ని రోజుల పాటు అమ్మకాలు జరిగినా..కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మాత్రం వాటి జాడలేకుండా పోయింది. ఇతర చోట్ల ఒకటి, రెండు రోజుల పాటు ఈ బియ్యం అమ్మకాలు సాగడంతో జిల్లాలోనూ జనాలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. కానీ ఈ బియ్యం ఎక్కడ ఇస్తారు..ఏ దుకాణంలో లభిస్తుందో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఆయా శాఖల అధికారులకు సైతం ఈ బియ్యం విక్రయాలపై స్పష్టత లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

నవతెలంగాణ-దహెగాం

బియ్యం ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. పెరుగుతున్న బియ్యం ధరలకు కళ్లెం వేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో దేశ ప్రజలకు రాయితీ ధరకు సన్నబియ్యం అందించాలని నిర్ణయించింది. కిలో రూ.29కే భారత్ రైస్ పేరుతో అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు ప్రకటించింది. ఐదు కిలోలు, పది కిలోల బస్తాలతో భారత్ రైస్‌ను విక్రయిస్తుంది. ఫిబ్రవరి ఏడో తేదీ నుండి బహిరంగ మార్కెట్‌లో అమ్మకాలు ప్రారంభించింది. అమ్మకం ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్నా జిల్లాలో మాత్రం బియ్యం కానరావడంలేదు. పౌర సరఫరాల శాఖ అధికారుల వద్ద భారత్ రైస్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధర నాణ్యతను అనుసరించి కిలో రూ.35 నుండి రూ.70 వరకు పలుకుతుంది. ఈ ధరతో పేద, మధ్య తరగతి ప్రజలు సన్నబియ్యం కొనే సాహసం చేయడంలేదు. అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రూ.29కే కిలో బియ్యాన్ని విక్రయించేలా నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయం బాగున్నా భారత్ రైస్ జిల్లాలో ఇప్పటివరకు కూడా అందుబాటులోకి రాలేదు. నాఫెడ్(నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా), ఎంసీసీఎస్ నేషనల్ కోఆపరేటివ్ కంజూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) సేంద్రియ బండార్ ఔట్‌లేట్‌తో పాటు ఈ కామర్స్ సంస్థలకు అప్పగించింది. ఈ కేంద్రాలకు అనుబంధంగా విక్రయ కేంద్రాలు లేకపోవడంతో రాయితీపై సరఫరా చేస్తున్న బియ్యం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సామాన్యులకు అందడంలేదు.

రేషన్ దుకాణాలకు అప్పగిస్తే మేలు...

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఎల్లప్పుడు అందుబాటులో ఉండే రేషన్ దుకాణాలకు భారత్ రైస్ విక్రయాలను అప్పగిస్తే బాగుంటుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి పల్లెలోనూ రేషన్ దుకాణం తప్పనిసరిగా ఉంటుంది కాబట్టి భారత్ రైస్ పథకాన్ని రేషన్ దుకాణాలకు అనుసంధానం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



చేతి గుర్తుకు ఓటు వేసి సుగుణక్కను గెలిపించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కొండపెల్లి గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ఎల్లూరు గ్రామంలో బీఎస్పీ నుండి కాంగ్రెస్‌లోకి పలువురు రావి శ్రీనివాస్ సమక్షంలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొయిరె బండు, నాయకులు చౌదరి తిరుపతి, మాజీ సర్పంచ్ సంజీవ్, కోఆప్షన్ సభ్యుడు సాజిద్, ఎలుకరి లచ్చన్న, నాగయ్య పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టేలా సహకారం అందించాలని మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి, సీనియర్ నాయకులు ఓటర్లకు కోరారు. సోమవారం మండల కేంద్రంలో గడపగడప, కిరాణ దుకాణాల్లో ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో పదేండ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం సామాన్య, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో విఫలమైందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి పల్లెలో నేటికి కాంగ్రెస్ అమలుపరిచిన పథకాలే ఉన్నాయని తెలిపారు. రాబోయే కాలంలో కేంద్రంలో కాంగ్రెస్‌నే గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్, కిజర్, విక్రమ్, రాకేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పఠనతో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతాయి

- కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బాల్యం నుండే విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం ద్వారా వారిలో మౌఖిక భాషా వికాస అభివృద్ధితో పాటు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించవచ్చని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి రూమ్ టూ రీడింగ్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో అభ్యసన కొనసాగింపుకు రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్, జిల్లా విద్యాశాఖ సహకారంతో రూపొందించిన 040-4520-9722 నెంబర్‌కు డయల్ చేయడం ద్వారా విద్యార్థులకు ఆకర్షణీయమైన అభిరుచి కలిగించే తెలుగు కథలు లభ్యమవుతాయని తెలిపారు. ఇవి విద్యార్థులు చదవటం ద్వారా పాఠనాసక్తితో పాటుగా శ్రవణ, ఆలోచన నైపుణ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో అమలవుతున్న ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూమ్ టూ రీడ్ డిస్ట్రిక్ లీడ్ కో ఆర్డినేటర్ జన్నిఫర్, సిబ్బంది పాల్గొన్నారు.

సింబల్ లోడింగ్ యూనిట్ల స్టోరేజ్ గది పరిశీలన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సింబల్ లోడింగ్ యూనిట్ల స్టోరేజ్ గది వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటామని కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం స్టోరేజీ గదిలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, సిర్పూర్, ఆసిసిఫాబాద్ సహాయ ఎన్నికల అధికారులు దీపక్ తివారి, దాసరి వేణుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ఉపయోగించిన సింబల్ లోడింగ్ యూనిట్లను స్టోరేజీ గదిలో భద్రపరిచి గదికి సీలు వేయడం జరిగిందన్నారు. స్టోరేజీ వద్ద భద్రత పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సీసీ కెమెరాలతో నిత్యం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసీల్దారు శ్రీనివాసరావు, ఎన్నికల సూపరింటెండెంట్ మధుకర్, నాయబ్ తహసీల్దారు జితేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com

చెత్త కుప్పలో ఆడ శిశువు లభ్యం

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రం నుంచి దర్మారం వెళ్లే ప్రధాన రహదారి పక్కన కాల్వ సమీపంలోని చెత్తకుప్పలో ఆడ శిశువు లభ్యమైంది. సోమవారం సాయంత్రం అటువైపు వెల్తున్న ప్రవీణ్ అనే వ్యక్తికి చెత్తకుప్పలో నుంచి శిశువు ఏడుపులు వినిపించాయి. వెంటనే ఆయన 100 నెంబర్‌కు కాల్ చేశాడు. స్పందించిన బ్ల్యూకోడ్ పోలీసులు హుటాహుటిన ఆ శిశును భవాని ఆస్పత్రికి తరలించిన చికిత్స చేయించారు. శిశువు ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలపడంతో ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు.

మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలో సోమవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, జన్నారం ఎస్ఐ రాజవర్దన్, పోలీస్ సిబ్బంది కలిసి ప్రధాన రహదారిపై ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలన్నారు.

వడ్ల కల్లాం ఏర్పాటు చేయాలని గ్రామస్తు ఆందోళన

నవతెలంగాణ-కడెం

మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామస్తులు వడ్ల కలం ఏర్పాటు చేయాలని సోమవారం ఆందోళన చేపట్టారు. ఇటీవల కొత్తమద్ది పడగ గ్రామ సమీపంలో గల అటవీశాఖ భూమిలో గతంలో ఉన్న వడ్ల కళ్లం వద్ద మైసంపెట్, రాంపూర్ పునరావాస గ్రామాలను అటవీ శాఖ అధికారులు అక్కడికి తరలించారు. దీంతో కొత్త మద్దిపడగ గ్రామస్తులకు వడ్ల కళ్ళం కొరత ఏర్పడింది. వడ్ల కల్లానికి అటవీ శాఖ స్థలం కేటాయించక పోవడంతో పాత కళ్ళం పక్కన ఉన్న నర్సరీ ప్రాంతంలో సోమవారం రైతులు వడ్లు పోసేందుకు యత్నించిన కడెం ఎఫ్ఆర్ఓ అనిత అడ్డుకున్నారు. దీంతో తమకు వడ్ల కళ్ళం కేటాయించాలని ఎఫ్ఆర్ఓను గ్రామస్తులు నిలదీశారు. గ్రామ రైతాంగానికి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కాగా అక్కడ నుండి వెళ్లిపోయిన ఎఫ్ఆర్ అనిత మళ్లీ ఘటన స్థలానికి తహసీల్దార్ సుజాతతో కలిసి వెళ్లి సమీపంలో ఉన్న ఓపెన్ ప్రాంతంలో వడ్లు పోసేందుకు అనుమతులు ఇస్తామని తెలుపడంతో గ్రామస్తులు, రైతులు ఆందోళన విరమించారు.

అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు తీసుకురావాలి

- కోర్టు ఆవరణలో న్యాయవాదుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టులను తేవాలని ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్ డిమాండ్ చేశారు. సివిల్ కేసులో తమకు వ్యతిరేకంగా వాదిస్తున్నరనే కక్ష్యతో ఖానాపూర్‌కు చెందిన న్యాయవాది మహేంద్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో నిసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ దేశంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. అనేక సందర్భాల్లో న్యాయవాద రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. ఖానాపూర్‌లో న్యాయవాదిపై దాడి చేసిన ప్రతివాదులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయన్ని రక్షించే తమకు రక్షణ కల్పించేలా ప్రభుత్వాలు బాధ్యతలు తీసుకుంటు చట్టాలు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎదుగుదలను ఓర్వలేకనే బీజేపీ నాయకులు అసత్య ప్రచారం

- న్యాయవాది మేకల మధుకర్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

దళిత బహుజన బిడ్డ కాంగ్రెస్‌లో చేరడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని, తనపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని న్యాయవాది మేకల మధుకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవీకి రాజీనామా చేసిన తర్వాతనే ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు. ఇది గుర్తించకుండా కారణాలు తెలుసుకోకుండా లేనిపోని ఆరోపణలు చేస్తూ తన మనోభావాలు దెబ్బతిసేలా బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పైగా కలెక్టర్, ఎస్పీ వద్ద ఫిర్యాదు చేయడం శోచనీయమని అన్నారు. నాటి నుంచి నేటి వరకు కూడా దళితులు, బహుజనుల ఎదుగుదలను బీజేపీ ఓర్వలేకపోతుందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బీజేపీలో ఎలాంటి ప్రాధాన్యత దక్కడంలేదని అన్నారు. అలాంటి పార్టీలోని నేతలకు తనను ప్రశ్నించే అర్హత ఏమాత్రం లేదన్నారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించుకుని బీజేపీకి తగినరీతిలో బుద్ధిచెబుతామని చెప్పారు. తన ఎదుగుదలను ఓర్వలేకనే అసత్య ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, న్యాయవాది అఫ్రోజ్, కాంగ్రెస్ నాయకులు ముజాయిద్, ఖయ్యూం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మాదిగ సంఘం నాయకుల మద్దతు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

బీజేపీ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తమ మద్దతు తెలుపుతూ మాదిగ సఘం నాయకులు సోమవారం కంది శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో మాదిగలకు అన్యాయం చేసిన బీజేపీకి మాదిగల ఒక్క ఓటు కూడా పడకూడని ఆ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళితుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ తరపున ప్రచారం చేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ, మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మోతే బారిక్‌రావు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాందాస్ మాదిగ, బిక్కి గంగాధర్, గాలి పెల్లి నాగన్న, ప్రసన్న కుమార్, మంతెన సోనియా, అలకొండ గంగాధర్, ముక్కెర అశోక్, కత్తి గంగాధర్, నళిగంటి మహేష్, కొరాటి ప్రభాకర్, కదరపు దేవదాస్, కాంపెల్లి అనిల్, గజ్జల విలాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలవైపు అడుగులు వేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలవైపు అడుగులు వేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటివల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సోమవారం స్థానిక జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరిక్షలు విద్యార్థి దశలో అత్యంత కీలకమని, ఇందులో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు సరైన మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయుల పనితీరు పట్ల ప్రశంసలు కురిపించారు. పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను, ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. తల్లితండ్రులు సైతం విద్యార్థుల ఉన్నతిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన వారిని ఆదర్శంగా తీసుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారిణి ప్రణీత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మంచిర్యాల



వేసవి సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాటశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని సెవెన్ హిల్స్ పాఠశాల, ధోనబండలోని శ్రీ చైతన్య పాఠశాల నిర్వాహకులు వేసవి సెలవులను పట్టించుకోకుండా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రయివేటు పాటశాలల పై అధికారుల పర్యవేక్షణ కరువవడంతోనే ఇలా పాఠశాల నిర్వాహకులు ఇష్ట రితిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఈదునూరి అభినవ్, మిట్టపల్లి తిరుపతి పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు



నవతెలంగాణ-జన్నారం

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, జిల్లా నాయకులు, రాగుల శంకర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని, ఫోన్కల్, బుడగ జంగాల కాలనీ, రాంనగర్, జువ్విగూడా గ్రామాల్లో బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం, తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు అందించింది అన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, 6 గ్యారంటీ స్కీమ్‌లతో మోసం చేసి ఓట్లు వేసుకొని, వాటిని అమలు చేయకుండా ప్రజలను, దగా చేస్తుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల అభివృద్ధి మరిచిందన్నారు. కాబట్టి ఈ రెండు పార్టీల నాయకుల, మోసపూరిత మాటలు నమ్మకూడదన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే, ప్రశ్నించే గొంతుక ఆయన ఆత్రం సక్కును, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కడారుల నర్సయ్య, శ్రీధర్ రావు, డాక్టర్ ఎస్ పెద్దన్న, మురళీ పాల్గొన్నారు.

పట్టణంలో పలు వార్డుల్లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగంతో పాటు ఎన్నికలు, రిజర్వేషన్లు కూడా రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ కోరారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో అయన స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వల పుణ్యమా అని రాష్ట్రంలో, దేశంలో విద్య ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, ఆకలి సూచిల్లో భారత్ మరింత దిగజారిందన్నారు. వివిధ వర్గాల మధ్య ఘర్షణలు లేపి లబ్ది పొందాలనే బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలన్న, ప్రజల హక్కులు, సమానత్వం రావాలన్న కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్, మైనార్టీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, గుత్తికొండ శ్రీధర్, అమీర్, ఉత్తురి రవీందర్, కొత్త వెంకటేశ్వర్లు, హాజీ చంద్రమౌళి, వెంకటస్వామిగౌడ్, బొప్పు సతీష్, మూల కిషన్, బాణాల రమేష్, మాడిశెట్టి శ్రీకర్, హఫీజ్, కత్తెరపాక రాకేష్, మినుముల శాంతికుమార్, మేడి లక్ష్మన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నేతకాని సామాజికవర్గం మద్దతు



నవతెలంగాణ-జైపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో నేతకానికి సామాజిక వర్గం కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తుందని నేతకాని కుల సంఘం నాయకులు జనగామ మంగ, జాడి లక్ష్మి, దుర్గం మల్లేష్, కామెర మనోహర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురిలో సీఎం రేవంత్‌రెడ్డి నేతకాని కార్పోరేషన్ ఏర్పాటు హైదరాబాద్‌లో భవనం నిర్మిస్తామని హామీ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ నేపథ్యంలో పెద్దపెల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణ గెలుపుకు నేతకానిసామాజికవర్గం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలన ద్వార ప్రతి వర్గానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో నేతకాని సామాజికవర్గం రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేతకాని సామాజిక వర్గానికి అండగా నిలిచిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సామాజికవర్గం నాయకులు ఆగిడి లింగన్న, జనగామ పోషన్న, కామెర లక్ష్మన్, నీలం శ్రీనివాస్, కుమ్మరి శేఖర్, దూట చంద్రయ్య, గోదారి తిరుపతి, దూట రాజబాపు, జంబిడి కిష్టయ్య, జాడి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణ గెలిస్తేనే ఆదిలాబాద్ అభివృద్ధి

నవతెలంగాణ-జన్నారం

కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలిస్తేనే ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, మంచిర్యాల జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రియాజుద్దీన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు పసియుల్లా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆత్రం సుగుణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలంటే ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆత్రం సుగుణ గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ సదుపాషా, రియాసత్ అలీ, నర్సింగ్ రావు, మోసిన్ శాఖాన్, పవన్, గోపి, మహిముద్ భాయ్, యండీ జహీర్, లకావత్ తిరుపతి, లచ్చన్న పాల్గొన్నారు.



కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించండి



నవతెలంగాణ-నస్పూర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ యువ నాయకుడు విజిత్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలోని 22వ వార్డులో కౌన్సిలర్ వంగ తిరుపతి, కురిమిళ్ళ అన్నపూర్ణతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్మికుడైన ఈశ్వర్‌కు సంపన్నుడైనా వంశీకృష్ణకు మధ్యల జరిగే పోరులో కార్మికుల కష్టాలు తెలిసిన నిరాడంబరుడు కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, అన్వేష్‌రెడ్డి, వెంకటొరెడ్డి, నాయకులు తిప్పరి రామయ్య, మేడం తిరుపతి, కురుమిళ్ళ మోహన్, రవి, భానుచందర్, అంబటి సమ్మయ్య, తిరుమల, జనార్ధన్, ఆకునూరి సంపత్, శంకర్, రవి గౌడ్ పాల్గొన్నారు.

విషపురుగు కాటుతో బాలుడి మృతి

నవతెలంగాణ-కాసిపేట



కాసిపేట మండలంలోని పెద్దనపల్లి న్యూ కాలనీ శివారులోని మామిడితోటలో దుర్గేష్ రామ్ కరణ్(5) అనే బాలుడు మృతి చెందినట్లు కాసిపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రామ్ కరణ్ రామ్ ప్రసాద్ అనే వ్యక్తి తన భార్య, ముగ్గురు పిల్లలతో పెద్దనపల్లి శివారులోని మామిడితోటలో కూలి పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం కూలి పనిలో భాగంగా మామిడికాయలు తెంపి రాత్రి పడుకున్నారు. సోమవారం ఉదయం నిద్రలేచి చూసే సరికి ఐదేళ్ల చిన్న కుమారుడు దుర్గేశ్ రామ్ కరణ్ కుడిచేతి మట్టపై వాపు కనిపించే సరికి వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విష పురుగు కుట్టడం వల్ల కాని లేదా మరి ఏదైనా ఆరోగ్య సమస్య వల్ల కాని తన చిన్న కుమారుడు మృతి చెంది ఉంటాడని తండ్రి రామ్ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో పనివేళలు మార్చాలి

నవతెలంగాణ-నస్పూర్

వేసవికాలం అధిక ఉష్ణోగ్రత మార్పు చెందిన కారణంగా ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలకు ప్రతి షిఫ్ట్‌లో మార్పులు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొంగుబంగారమైన సింగరేణి జాతీయ సంపదను తీసే క్రమంలో కార్మికులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ సమయాలలో మార్పు చేసుకుని కార్మికులకు వేసవికాలంలో ఇచ్చే మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ షిఫ్ట్ సమయాలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పని వేళల మార్చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, కార్మికుల ఆరోగ్యానికి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్తున్న సింగరేణి యాజమాన్యం ఆచరణలో సాధ్యమయ్యే పరిష్కార మార్గం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటింటికి బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్


లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ బీఆర్ఎస్ ఇన్‌చార్జీ గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్‌కే-4 గడ్డ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ఓదెలు, యువజన పాల్గొన్నారు.

ఓటు వినియోగించుకున్న పట్టణ పోలీస్ సిబ్బంది

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

లోక్‌సభ ఎన్నికలకు విధులు నిర్వహించే పోలిస్ అధికారులకు సోమవారం బ్యాలెట్ ద్వారా పట్టణ పోలీస్‌స్టేషన్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అత్యంత విలువైన మా ఓటును సిబ్బందితో కలిసి చెన్నూరుకు వెళ్లి ఓటు సద్వినియోగం చేసుకోవడం జరిగిందగని స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నూనె శ్రీనివాస్ తెలిపారు.

విద్యుద్ఘాతంతో వరిగడ్డి వాహనానికి అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని నర్వ గ్రామం నుంచి తిర్యాణి మండలం గంభీరావుపేట్‌కు వరిగడ్డి తరలిస్తున్న బొలేరా వాహనం సోమవారం విద్యుద్ఘాతంతో అగ్ని ప్రమాదానికి గురైంది. బొలేరో వాహణంలో తరలిస్తున్న వరి గడ్డి కట్టలు విద్యుత్ తీగలకు తాకడంతో షాట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గుర్తించిన బొలేరో వాహనం డ్రైవర్ వాహణాన్ని గ్రామానికి దూరంగా తరలించి స్థానిక పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. విషయం తెల్సుకున్న మంచిర్యాల అగ్నిమాపక సిబ్బంధి సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేయగా బాధితుని పిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దండేపల్లి

బీఆర్ఎస్ దండేపల్లి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చింటూ శ్రీనివాస్ తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా అల్లంల సంతోష్, గౌరవ అధ్యక్షునిగా బొమ్మన మహేష్, ప్రధాన కార్యదర్శిగా వేముల లక్ష్మణ్, కోశాధికారిగా అరిగెల సురేష్, ఉపాధ్యక్షుడిగా ఎండీ కాజా, అల్వాల సత్యం, సలహాదారులుగా సత్తన్న, చంద్రయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని రాజుర గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీఓ రాజ్‌వీర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనులు సక్రమంగా చేయాలని జాబ్ కార్డు లేనివారికి జాబ్ కార్డులు ఇప్పించాలని సిబ్బందికి సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ఉదయం పూటనే పనులు ప్రారంభించలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. ఉపాధి హామీ కూలీలకు నీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని సిబ్బందికి సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com

సంతలో జోరుగా ప్రచారం

నవతెలంగాణ-కౌటాల



పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గరపడడంతో ప్రధాన పార్టీల నాయకులు ప్రచారంలో జోరు పెంచారు. సోమవారం మండల కేంద్రంలోని వారసంతలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల స్థానిక నాయకులు ప్రచార రథాలతో ప్రచారం నిర్వహించారు. అన్ని పార్టీల నాయకులు వారి గుర్తులను చూపించి ఓటు వేయాలని కోరుతూ నమూనా ఈవీఎం బ్యాలెట్ పత్రాలను ఓటర్లకు అందజేశారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఉమ్మడి ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని చీలపెల్లి, మేడిపెల్లి, రావణ్‌పెల్లి తదితర గ్రామాల్లో పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అన్ని సామాజిక వర్గాలకు ఆర్థికంగా, వైద్య, విద్యపరంగా సంక్షేమ పథకాలు అందించిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజల వాదం పార్లమెంటులో వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎలుములె కిశోర్, మోగిళి, సత్తయ్య, నరిగెవార్ రాజు, కిర్మరె తరుణ్, షాహిద్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కళాశాల డైరెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆదిలాబాద్ క్రిసెంట్ క్రిసెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సోమవారం కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ బిలాల్ పుష్పగుచ్ఛాలి అందించి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ఉత్తమ ఫలితాలు మరెన్నో సాధించాలని ఆకాక్షించారు.

దేవాపూర్‌లో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-కాసిపేట

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని దేవాపూర్ ఆటో స్టాండ్ మీదుగా కాలనీల్లో సీఏపీఎఫ్ బలగాలు, పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కని, దానిని స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, సీఏపీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులలో భాగంగా పోలింగ్ కేంద్రాలు కలిగిన పాఠశాలలలో పనులను నాలుగు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి విద్యాశాఖ, ఎన్నికల నోడల్ అధికారులు, పంచాయతీ, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల కోసం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేసిన పాఠశాలకు ప్రాధాన్యతనిచ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుదీకరణ, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, ర్యాంపుల నిర్మాణం పనులను వేగవంతం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, పాఠశాలలలో విద్యుత్ నియంత్రిక బోర్డులు అమర్చాలని, పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్‌లో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నీట్ ఎగ్జామ్‌కు హాజరై పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగ మారిందన్నారు. పరీక్ష కేంద్రాల్లో జిల్లాకు చెందిన 299 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, వారికి అధికారులు న్యాయం చేసి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ మండల్ కమిషన్ ఆసిఫాబాద్ కన్వీనర్ పిప్రే సాయి ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి తరపున విస్తృత ప్రచారం

నవతెలంగాణ-సారంగాపూర్

కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు మేలు జరుగుతుందని, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని నిర్మల్ కిసాన్ సెల్ అధ్యక్షులు అట్ల పోతారెడ్డి, ఆదిలాబాద్ స్టేట్ కిసాన్ సెల్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని దేవితండా, దేవి నగర్, అడెల్లి తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి 100 రోజులు పని కల్పించిందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కూలీలను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల వేతనం పెంచబోతున్నదని, మేనిఫెస్టో ప్రకారం పేదలకు మంచి జరగనుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు చవాన్ భీమ్‌రావు, రైతు స్వరాజ వేదిక అధ్యక్షుడు సంగెపు బోర్రన్న, సీపీఐ(ఎం) నాయకులు రామ్ లక్ష్మణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని ఆదిలాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రాథోడ్ సుభాష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మారుమూల గ్రామాల్లో ఇప్పటికి కనీస మౌలిక సౌకర్యాలు లేవన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తనకు ఎంపీగా ఒకసారి అవకాశం కల్పించి గెలిపించాలని, అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. సమావేశంలో ఆయనతో పాటు గోవింద్ రావ్, బాలాజీ, సాయికుమార్, అంబాదాస్, గోరత్, తరుణ్, కిట్టు పాల్గొన్నారు.

నీట్ సరిగా రాయలేదని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నీట్ సరిగ్గా రాయలేదని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఏమాకుంటలో చోటు చేసుకుంది. ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపిన వివరాల ప్రకారం.. కాగ్నె సనత్(17) ఆదివారం జరిగిన నీట్ పరీక్ష సరిగ్గ రాయలేదని సోమవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉట్నూర్ ఆస్పత్రికి తరలించారు. తండ్రి దిగాంబర్ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రెబ్బెన

కుమురం భీం జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫిరాజుహుర్ రెహమాన్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఈగ కనకయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్ సంపత్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం శ్రీనివాస్‌రావు, వైస్ ప్రెసిడెంట్‌గా బోగె ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎ కల్పన, జాయింట్ సెక్రటరీగా ఎం రవీందర్, ట్రెజరర్‌గా పి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఎం శృతిక, డి హర్షితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-రెబ్బెన

ఆదివాసీ ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని నంబాల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలను కలిసి కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, మెనీఫెస్టోలో పెట్టిన విధంగా ఆరు గ్యారెంటీల అమలుపై క్లుప్తంగా వివరించారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసి దేశాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాష్‌రావు, మండల అధ్యక్షుడు ఎల్ రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మసాడి జగన్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఆనంద్‌రావు, దుబ్బారావు, నంబాల మాజీ ఎంపీటీసీ కొవ్వూరి శ్రీనివాస్, నంబాల మాజీ సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, వెంకటి, రెబ్బెన ఎంపీటీసీ మధునయ్య, మురళీ, ఫిర్సింగుల తిరుపతి, గుండ రవి, గణేష్ పాల్గొన్నారు.

ఇంద్రనగర్‌లో..

మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో నాయకులు ప్రచారం చేపట్టారు. ఉపాధిహామీ కూలీలను కలిసి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కోసం ఆత్రం సుగుణక్కను ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వేముర్ల సంతోష్, మోడెం సుదర్శన్‌గౌడ్, చెన్న సోమశేఖర్, మడ్డి శ్రీనివాస్, నాయకులు ఎరుగటి రంగయ్య, వడ్లూరి తిరుపతి పాల్గొన్నారు.

ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-రెబ్బెన

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. సోమవారం మండలకేంద్రంలో మండల శివారులోని ఉపాధిహామీ కూలీల వద్దకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OFCHITS : AT ADILABAD
ARB.No. 27 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India)Private Limited Mancherial Branch, Represented by itsForeman ....Disputant
//AND//
MRS. SHAKAPURAM UMARANI & Others ....Opponents

To,
1.**Shakhapuram Uma Rani, W/o. Sathish,** Age.40 years, Occ: Contract Lecturer(Maths), O/o. T.T.W.R. Junior College(Girls), Utnoor, Adilabad Dist. R/o.H.No.2-00, Cherlapalli, Devuniguda, Jannaram, Mancherial Dist.
3. **Moluguri Pavan, S/o. Satyanarayana,** Age.41 years, Occ:General Mazdoor, Emp.Id.02918699, O/o. Adriyala LWP , The Singareni Collieries Company LTD, RG-III Area, Peddapalli Dist. R/o. Q.No.ST2-1962, 8 Inc Cly, Godavarikhani, Ramagundam(M), Peddapalli Dist.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGIS TRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB.NO. 37 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR. Juvvi Chandra Mouli & Others ....Opponents

To,
2. **Rasuri Venu, S/o. Rayalingu,** Age.37 Yrs, Occ:General Mazdoor, Emp Id: 2387953, O/o. GDK-OC-III, The Singareni Collieries Company LTD, RG-II Area, Peddapalli Dist. R/o. H.NO.20-2-89, Gandhi Nagar, Godavarikhani, Peddapalli Dist.
5. Budime Surendar, S/o Rayamallu, Age.39 Yrs, Occ:Coal Cutter, Emp Id: 2387953, O/o. K.K-5 Incline, The Singareni Collieries Company LTD, Mandamarri Area, Mancherial Dist. R/o.H.No.5-43, Akenapally, Bellampalli, Mancherial Dist.
6.Kola Narsimulu, S/o.Venkaty, Age.53 Yrs, Occ:V.R.O, O/o. Tahsildar Office, Jannaram, Mancherial Dist. R/o.H.No.2-68, Ponnaram, Mandamarri, Mancherial Dist.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB.NO. 38 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR. Parvathi Naresh Kumar & Others ....Opponents

To,
1. Parvathi Naresh Kumar, S/o.Mallaiah, Age.37 Yrs, Occ:Therapy Business Manager, O/o. Abott India Limited, H.No.2-10-2114, Bhagya Nagar Colony, Karimnagar. R/o. H.No.1-34/1, Opp.Police Station, Hazipur, Mancherial-504208.
2. Pasha Khan, S/o. Bade Khan, Age.46 Yrs, Occ:Attender, Emp Id. 1334455, O/o. Dist Public Relation Office(D.P.R.O), Collectarate complex, Mancherial. R/o. H.No. 12-411, Islampura, Near Masjid, Mancherial.
3.Abdul Yakoob, S/o.Vazeer, Age.40 Yrs, Occ:General Mazdoor, Emp Id: 02936231, O/o. R.K-6 Incline, The Singareni Collieries Company LTD, Srirampur Area, Mancherial Dist. R/o Flat No.304, Sri Saptha Sai Apartment, Hitech City, Mancherial-504208.
7. Santhapuri Satheesh, S/o. Raghava Rao, Age.39 Yrs, Occ: Manager, O/o.Cipla Limited, Hyderabad.R/o.H.No.8-4-415, Ganesh Nagar, Near CPI Office, Karimnagar.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB.NO. 32 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR.Mohammad Arshad & Others ....Opponents

To,
5. Jani Khan, S/o. Khasim Khan, Age.56 Yrs, Occ: Lineman, Emp Id: 2812819, O/o. RK-7 Incline, The Singareni Collieries Company LTD, Srirampur Area, Mancherial Dist. R/o. Q.No.ND-2478, Nagarjuna Colony, CCC, Naspur, Mancherial Dist.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB.NO. 34 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR. Erraboina Nares & Others ....Opponents

To,
1.Erraboina Naresh, S/o.Mallesh, Age.34 years, Prop.M/s. Sri Mallikarjuna Traders, Velganoor(V), Dandepally(M), Mancherial Dist. R/o. H.No.2-65, Velganoor (V), Dandepally (M), Mancherial Dist-504215.
5.Erraboina Nagajyothi, W/o. Naresh, Age. 35 years, Occ: House Wife. R/o.H.No:2-65, Velganoor(V), Dandepally (M), Mancherial Dist.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB NO. 39 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MRS. Induri Maheshwari & Others ....Opponents

To,
3. Peddi Raju Vivek Raju, S/o. Suresh Babu, Age.36 Yrs, Occ:S.G.T, Emp Id: 2384337, O/o. M.P.P.S, Beeravelli, Chennur(M), Mancherial Dist. R/o.H.NO.7-152, SC Colony, Chennur, Mancherial Dist-504201.
5. Udutha Mallanna, S/o. Odelu, Age.46 Yrs, Occ:General Mazdoor, Emp Id: 0999097, O/o. GDK-2 Incline, The Singareni Collieries Company LTD, RG-I Area, Godavarikhani, Peddapalli Dist. R/o.H.No.ST2-136, Bus Stand Colony, Godavarikhani, Peddapalli Dist.
6. Induri Praveen, S/o.Balesh, Age.39 Yrs, Occ: Hamali Works(Mancherial) H.NO.4-15, Kothawada, Vempalli, Mancherial-504208.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB.NO. 29 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India)Private Limited Mancherial Branch,Represented by its Foreman ....Disputant
//AND//
MR. Gogikar Sathish & Others ....Opponents

To,
2.Roopreddy Thirupathi, S/o. Mallaiah, A/a.40 Yrs, Occ:General Mazdoor, Emp Id: 02934815, O/o. SRP-1 Incline, The Singareni Colleries Company LTD, Srirampur Area, Mancherial Dist. R/o. H.No. 3-29, Kundaram, Jaipur(M), Mancherial Dist-504216.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB NO. 40 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR. Mekala Malleshaiah & Others ....Opponents

To,
2.Anthadupula Veeraswamy, S/o.Durgaiah, Age.39 Yrs, Occ: A.E(M), Emp.Id. 322189, O/o.T.S.R.T.C, Godavarikhani, Peddapalli Dist. R/o.H.No.21-1-72/D, Sri Nagar Colony, Godavarikhani, Peddapalli Dist.
3.Teppa Rajendher, S/o. Ailaiah, Age.55 Yrs, Occ: ADC(Tech), Emp.Id. 310691, O/o. T.S.R.T.C, Mancherial. R/o. H.No.1-200, Hamaliwada, Mancherial-504208.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB.NO. 35 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR. Merugu Mallesh & Others ....Opponents

To,
1.Merugu Mallesh, S/o.Rayallingu, Age.33 Yrs, Prop.M/s.Sri Anjana Traders, SLR Nagar, CCC, Naspur, Mancherial Dist. R/o.H.No.7-91, Mittapally, Gollakota, Luxettipet(M), Mancherial-504208.R/o.H.No.17-10/3, SLR Nagar, Opp.More Super Market, CCC,Naspur,Mancherial Dist.
2.Thungapindi Thirupathi, S/o. Pocham, Age.35 Yrs, Prop.M/s.Sri Shiva Ganesh Tiles & Sanitation, H.No.13-817/1, Medariwada, Luxettipet Road, Mancherial, Mancherial Dist. R/o.H.No.C-81, Main Road, Narsingapoor(V), Jaipur(M), Mancherial Dist-504216.
3.Pamula Murali, S/o. Laxmaiah, Age.40 Yrs, Occ:General Mazdoor, Emp.Id.02919027, O/o. SRP-OC-I, The Singareni Collieries Company LTD, Srirampur Area, Mancherial Dist. R/o. H.No.6-14, Bharath Colony, Somagudem, Akenipally, Mancherial Dist-504251.
4.Chikkala Sampath kumar, S/o. Ramulu, Age.51 Yrs, Occ:Chain Man, Emp.Id.2887262, O/o. Dy.GM Survey-SRP(G.M.Office), The Singareni Colleries Company LTD, Srirampur Area, Mancherial Dist. R/o. H.No.2-62,SC Colony, Police station Road, Jaipur(V&M), Mancherial Dist.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson at 11.00 A.M Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : AT ADILABAD
ARB NO. 41 Of 2024

Between :
M/s Brindavan Chits Karimnagar (India) Private Limited Mancherial Branch, Represented by its Foreman ....Disputant
//AND//
MR. Gandla Suresh & Others ....Opponents

To,
1. Gandla Suresh, S/o. Satyanarayana, Age.34 Yrs, Occ;Principal, Success School, Medaripet, Dandepalli(M), Mancherial Dist. R/o. H.No:1-8/1, Narsapur, Dandepalli(M), Mancherial.
2.Poonem Pramod, S/o. Narsaiah, Age.36 Yrs, Occ:General Mazdoor, Emp Id: 01603649, O/o. Adriyala LWP, The Singareni Collieries Company LTD, RG-III Area, Centenary Colony, Peddapalli Dist. R/o. Q.No:SD-131, 8 Incline Colony, Godavarikhani, Peddapalli Dist.
4.Ennapureddy Sampath, S/o. Mallaiah, Age. 43 Yrs, Occ:Trammer, Emp Id: 02375215, O/o. Kasipeta, The Singareni Collieries Company LTD, Mandamarri Area, Mancherial Dist. R/o. H.No.6-89, Opp.School Ground, Somagudem, Bellampalli, Mancherial Dist.
5.Pattem Srinivas, S/o.Komuraiah, Age. 52 Yrs, Occ: Points Man-A, EMP ID. 24203268871, O/o. South Central Railway, Mancherial, Mancherial Dist. R/o: Q.NO. 26/6, Jafar Nagar, Railway Quarters, Mancherial, Mancherial Dist-504208.
6. Gandla Laxmi, W/o. Satyanarayana, Age.59 Yrs, H.No:1-8/1,Narsapur,Dandepally, Mancherial.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money, summons were issued on you, but you failed to receive the same, The above Dispute is **posted on 25/05/2024** for your appearance. On that day you have appear inperson **at 11.00 A.M** Before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD